

స్వర్ణాల చెరువు పరిశీలన

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్: ప్రముఖ బారాషహీద్ దర్గా గంధ మహోత్సవాలను పురస్కరించుకొని స్వర్ణాల చెరువులోని గుర్రపు డెక్క ఆకును పూర్తిగా తొలగించి, చెరువు నీరు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. బారా షహీద్ దర్గా స్వర్ణాల చెరువు ప్రాంతంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న గుర్రపు డెక్క ఆకు తొలగింపు పనులను కమిషనర్ గురువారం పరిశీలించారు. జులై 6 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రొట్టెల పండుగను పురస్కరించుకుని దర్గా ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. చెరువులో, బహిరంగ ప్రదేశాలలో ఏలాంటి వ్యర్థాలు వేయకుండా నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. స్టోన్ హౌస్ పేట సచివాలయం పరిధిలో జరుగుతున్న ప్రాపర్టీ టాక్స్ రీ సర్వే పనుల రికార్డులను తనిఖీ చేశారు.నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, రెవెన్యూ విభాగాల అధికారులు ఉన్నారు.

నెల్లూరులో ఇఎస్ఐ 100 పడకల ఆస్పత్రి..!

-పాత భవనాన్ని పడగొట్టేందుకు సన్నాహాలు
-ఎంపి 'వేమిరెడ్డి' ప్రత్యేక చొరవ
-25 వేల మంది కార్మికులకు ప్రయోజనం

నెల్లూరు నగరంలో కార్మిక సంక్షేమ (ఇఎస్ఐ) ఆస్పత్రి నిర్మాణానికి సన్నాహాలు ఊపందుకున్నాయి. పొదలకూరు రోడ్డులో ప్రస్తుతం ఉన్న ఇఎస్ఐ డిస్పెన్సరీ స్థానంలోనే నూతనంగా 100 పడకలతో అధునాతన ఆస్పత్రి నిర్మాణం జరగనుంది. ఇప్పటికే కేంద్ర బృందం పరిశీలన చేసింది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఢిల్లీలోని ఇఎస్ఐ పెద్దలను కలిసి ఇప్పటికే విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న పాత భవనాలను పడగొట్టి ఆ స్థానంలో నూతన భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని విజయవాడలోని ఇఎస్ఐ అధికారులు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. త్వరలో కార్యరూపం దాల్చనుంది. ఇదే జరిగితే నెల్లూరు జిల్లాలోని 25 వేల మంది కార్మికుల కుటుంబాలకు ఎంతో ప్రయోజనం జరగనుంది. వైద్యం ఖరీదైన సమయంలో కార్మికుల సంక్షేమ కోసం ఏర్పాటు కానున్నా ఈ ఆసుపత్రితో ఎంతో ఉపయోగం కానుంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కార్మికుల సంక్షేమ కోసం... ఆరోగ్య రక్షణ పేరుతో (ఇఎస్ఐ) ఆసుపత్రి సాగుతోంది. నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డులో 1975లో ఇఎస్ఐ డిస్పెన్సరీ కోసం 2 ఎకరాలు కేటాయించారు. 1979లో అందులో భవనాలు నిర్మాణం చేశారు. 46 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో భవనాలు శిథిలావస్థకు చేరిపోయాయి. నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. జిల్లా వ్యాప్తంగా పరిశ్రమలు, చిన్న చిన్న పరిశ్రమల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పనిచేస్తున్నారు. పొదలకూరు రోడ్డులోని ఎకె నగర్‌లోని డిస్పెన్సరీ బెడ్స్, పరీక్ష కేంద్రాలు, మందుల వంటి కనీస సదుపాయాలు లేకుండా పోయాయి. కార్మికులు రోజు రోజుకు పెరుగుతున్నా ఇఎస్ఐ వైద్య సేవలు తగ్గుతున్నాయి. దీర్ఘకాలిక రోగాలకు మందులు లేని పరిస్థితులు ఎదుర్కొనున్నాయి. మౌలిక సదుపాయాలు, వైద్యులు, సిబ్బంది, పూర్తి స్థాయిలో లేరు. కనీసం మరుగుదొడ్లు, మంచినీరు వంటి సదుపాయాలు ఇక్కడ కరువే. ఒకప్పుడు నగరం శివారు ప్రాంతంలో ఉన్న ఇఎస్ఐ ఆసుపత్రి ఇప్పుడు నగ రంలోని ప్రధాన కేంద్రంగా మారింది. రెండు ఎకరాలు విలువైన భూమి ఉన్నప్పటికీ నిర్వహణ లేకపోవడంతో కంప చెట్లతో దర్శన మి స్తుంది. పడుగుపాడు, నెల్లూరు డిస్పెన్సరీ లను కలిపి ఏకె నగర్‌లోని ఏర్పాటు చేసినా కార్మికులకు పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది.

100 పడకల ఆస్పత్రికి సన్నాహాలు..!

నెల్లూరు జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. అందుకు అనుగుణంగా కార్మిక సంక్షేమం జరగడం లేదు. అందులో ప్రధానమైనది ఇఎస్ఐ ఆసుపత్రి. నెల్లూరులో ప్రస్తుతం కేవలం డిస్పెన్సరీ మాత్రమే ఉంది. ఆస్పత్రి కావాలంటే తిరుపతి వెళ్లాల్సిందే. ఈ నేపథ్యంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఢిల్లీలోని కేంద్ర కార్మిక శాఖ మంత్రి, ఇఎస్ఐ అధికారులతో గతంలో భేటీ అయ్యారు. నెల్లూరు జిల్లాకు ఇఎస్ఐ ఆసుపత్రి ప్రాధాన్యత వివరించారు. ఇఎస్ఐ అధికారులు నెల్లూరులో ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన భూమి,తదితర వివరాలు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్న డిస్పెన్సరీ సుమారు 2 ఎకరాలు విలువైన భూమిలో ఉంది. నగర ప్రజలకు అందుబాటులో ఉండనుంది. ఇదే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో విజయవాడలోని ఇఎస్ఐ అధికారులు ప్రస్తుతం ఉన్న డిస్పెన్సరీ భవనాలను తొలగించేందుకు అనుమతిని కోరుతూ గత నెల 9వ తేదీ ఢిల్లీకి లేఖ రాశారు. అనుమతి వచ్చిన వెంటనే పాత భవనాలు తొలగించనున్నారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి సన్నాహాలు వేగంగా సాగుతున్నాయి. అనుమతులు వచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం ఉన్న డిస్పెన్సరీ ఆసుపత్రి నిర్మాణం పూర్తయ్యేవరకు మరో భవనంలోని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

పొదలకూరు రోడ్డులోని ఇఎస్ఐ డిస్పెన్సరీ

25 వేల మంది కార్మికులకు ప్రయోజనం..!

నెల్లూరు నగరంలో ఇఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం జరిగితే జిల్లాలోని 25 వేల మంది కార్మికులు ప్రయోజనం జరగనుంది. వివిధ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులతోపాటు, నగరంలోని వివిధ చిన్నతరహా పరిశ్రమలు, షాపులు, ప్రాజెక్టుల్లో పనిచేసే కార్మికుల కుటుంబాలకు ఎంతో ప్రయోజనం జరగనుంది. ప్రస్తుతం ఏ చిన్న వైద్యం కావాలన్న తిరుపతి ఇఎస్ఐ ఆసుపత్రికి వెళుతున్నారు. ఇక్కడే నిర్మాణం జరిగితే వేలాది మంది కార్మిక కుటుంబాలకు ఉపయోగం జరగనుంది. నెల్లూరు రూరల్ ప్రాంతంలో పెద్ద స్థాయిలో నిర్మాణం జరగనున్న ఆ ఆసుపత్రితో పొదలకూరు రోడ్డు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఇప్పటికే పొదలకూరు రోడ్డు రూపు రేఖలు మార్చేశారు. సెంటర్ లైటింగ్,రోడ్లతో కళకళలాడుతోంది. ఇఎస్ఐ ఆసుపత్రి వస్తే ఈ ప్రాంతంతోపాటు, జిల్లాలోని కార్మికుల వైద్య కష్టాలు తీరనున్నాయి..

'కాకాణి' కి మళ్లీ రిమాండ్..!

రైల్వే కోర్టుకు హాజరు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డికి మరో కేసులో రిమాండ్ విధించారు. ఇప్పటికే మూడు రిమాండ్లు వేశారు. తాజాగా గురువారం ఉదయం నగరంలోని రైల్వే కోర్టుకు కాకాణి గోవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని కృష్ణపట్నం పోర్టు సమీపంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి అనధికారికంగా టోల్‌గేట్ ఏర్పాటుచేసి, వాహనదారుల నుంచి నగదు వసూళ్లు చేశారనే ఆరోపణ లున్నాయి. ఇందుకు సంబంధించిన కేసు నమోదైంది. ఈకేసుకు సంబంధించి ఆయన రైల్వే కోర్టుకు హాజర య్యారు.-ాదోప వాదనలు విన్న న్యాయమూర్తి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వచ్చే నెల 7 వరకు రిమాండ్ విధించారు. ఇప్పటికే కాకాణి మూడు రిమాండ్స్ విధించారు. అది కొన సాగుతుండగా మరికొన్ని కేసులు వచ్చి చేరుతున్నాయి.

రైల్వే కోర్టుకు హాజరైన కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ఎస్‌డబ్ల్యుఎఫ్ ధర్నా

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఆర్‌టిసి డిపో గ్యారేజీ వద్ద ఎస్‌డబ్ల్యుఎఫ్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన సభ గురువారం జరిగింది. ఈ సభకు ఆ సంఘం కందుకూరు ఎఫ్ డిపో ఉపాధ్యక్షులు బి మాలకొండయ్య అధ్యక్షత వహించారు. కార్యదర్శి దాసరి రమణయ్య మాట్లాడారు. ప్రభుత్వం 8 గంటల పని బదులు 10 గంటలు పని చేయాలని మహిళా కండక్టర్లు కూడా రాత్రులు డ్యూటీ చేయాలని జీవో విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండించారు..తక్షణమే ప్రభుత్వం ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు పట్టణ నాయకులు ఎస్ఎ గౌస్ మాట్లాడారు. రీజియన్ ఉప కార్యదర్శి వేమూరి వెంకటేశ్వర్లు ,కె శ్రీనివాసరావు, డెలిగేట్స్ కందుకూరు టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు యం నరసింహం, డి మహేష్ బాబు, సిఐటియు నాయకులు డిఎం రాయుడు, మహిళా సంఘం జిల్లా నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా పాల్గొన్నారు.

రైతులకు యంత్ర పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు

వ్యవసాయ యాంత్రీకరణలో ఆధునిక శాస్త్ర సాంకేతిక పద్ధతులను రైతులకు మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ వ్యవసాయ అధికారులకు సూచించారు. గురువారం నగరంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో జిల్లాస్థాయిలో వ్యవసాయ యంత్రపరికరాలను కలెక్టర్ ఆనంద్ రైతులకు పంపిణీ చేశారు. లెక్టర్ మాట్లాడుతూ 2024-25 సంవత్సరమునకు గాను వ్యవసాయ యాంత్రీకరణ పథకము ద్వారా జిల్లాలో 1452 వ్యవసాయ యంత్రపరికరాలను రాయితీపై రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ పరికరాల మొత్తం ధర 6,80, 48,750/- (ఆరు కోట్ల ఎనభై లక్షల నలభై ఎనిమిది వేల ఏడు వందల యాభై రూపాయలు) కాగా, 2,86,96,220/- (రెండు కోట్ల ఎనభై ఆరు లక్షల తొంభై ఆరు వేల రెండు వందల ఇరవై రూపాయలు) రాయితీగా మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారిణి పి. సత్యవాణి మాట్లాడుతూ, నియోజక వర్గ వారీగా ఎన్ని పరికరాలు ఎంత సబ్సిడీ ఇచ్చారో వివరించారు. వీరితో పాటుగా ఆగ్రోస్ రీజనల్ మేనేజర్ విద్యాసాగర్, సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను ఉపయోగంలోకి తేవాలి

సిఐటియు రూరల్ కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని ఏసి మార్కెట్ ప్రాంతంలో మరుగుదొడ్లను ఉపయోగంలోకి తీసుకురావాలని సిఐటియు రూరల్ కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ఈ మేరకు సిఐటియు రూరల్ కమిటీ నాయకులు అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రూరల్ కార్యదర్శి కె పెంచల నరసయ్య మాట్లాడుతూ ఏసీ మార్కెట్ నందు మరుగుదొడ్లు ఉన్న అవి నిరుపయోగంగా ఉన్నందువలన మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్కెట్లో హమాలీలు, చిరు వ్యాపారులు, రైతులు, వందలాదిమంది నిత్యం ఇక్కడికి వస్తుంటారు. దాదాపు రెండు నెలల నుండి మరుగుదొడ్లు ఉపయోగం లో లేకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, కోనేరు మార్కెట్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మోహన్, కే. సురేష్ ఎన్వి రమణయ్య, గంగు రాజు, సయ్యద్ బాషా, గిరి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పాఠశాలకు వస్తువులు బహూకరణ

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రంలోని కమిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994 – 99 మధ్య చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల అవసరాల రిత్యా 50వేల రూపాయల విలువ గలిగిన సౌండ్ సిస్టం,30 వేల రూపాయల విలువగల 60 కుర్చీలను పాఠశాలకు బహుకరించారని ప్రధానో పాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు తెలిపారు. వారి ప్రతిని ధులుగా బక్కమంతుల ఓంకారం,మైలా ప్రసాదు, మద్దా బాలు లు సామాగ్రిని గురువారం పాఠశాలకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ,ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు వారిని అభినందించారు.

వస్తువులను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఎరువుల దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి - లింగసముద్రం

ఇటీవల జరిగిన మండలస్థాయి అధికారుల బదిలీలలో భాగంగా లింగసముద్రం వ్యవసాయ అధికారి పామూరు మండలానికి బదిలీపై వెళ్ళగా నూతన మండల వ్యవసాయ అధికారిగా గుడ్లూరు మండల వ్యవసాయ అధికారి బి . రవికుమార్ ని ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి నియమించారు. చిన్నపవనిలోని శ్రీ లక్ష్మీ సాయి బాబా ఫెర్టిలైజర్ షాపును తనికీ చేసి రికార్డులను,నిల్వలను పరిశీలించి నాణ్యమైన ఎరువులు,పురుగు మందులు మరియు విత్తనాలను రైతులకు అందు బాటులో ఉంచవల సినదిగా మనవిచేస్తూ నిభంధనలు అతిక్రమించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరిక జారీ చేశారు.రైతులు అందరికి సకాలములో అందు బాటులో ఉంటూ వారికి సూచనలు సలహాలను అందిస్తూ రైతుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తానని చెప్పారు.

ఎరువుల దుకాణంలోతనిఖీ చేస్తున్న దృశ్యం

'మెడికవర్'లో ఆధునిక శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని మెడికవర్ హాస్పిటల్ లో అత్యాధునిక పద్ధతులతో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ బిఎల్ఎస్. కుమార్ బాబు, డాక్టర్ కే. శశిధర్ రెడ్డి, డాక్టర్ ఎం.సి. వినోద్ కుమార్ రెడ్డి, డాక్టర్ సందేశ్ రెడ్డి తెలిపారు. గురువారం మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మోకాళ్ల నొప్పితో నిత్యం నరకం అనుభవించేవారు ఈ ఆపరేషన్ చేయించుకుని నూతన నొప్పి లేని జీవితాన్ని పొందాలని విజ్ఞప్తి చేశారు. మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు ఎవరికి అవసరం, శస్త్ర చికిత్సలు ఎన్ని రకాలు, దాని వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. దెబ్బతిన్న మోకాలి కీలు భాగాలను కత్రిమ ఇంప్లాంట్ లతో భర్తీ చేసే వైద్య ప్రక్రియనే మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స అంటారని తెలిపారు. తీవ్రమైన ఆర్థరైటీస్ (కీళ్ల వాతం), గాయాలు, కీలు సమస్యల వల్ల మోకాళ్లలో తవ్రమైన నొప్పి కదలికల్లో ఇబ్బందులు ఉన్న వారికి మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను సిఫార్సు చేస్తామన్నారు.

అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు

అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలువర్తించేలా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఇందుకూరుపేట ప్రాజెక్టు కార్యదర్శి ఎస్కె మస్తా నమ్మ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ పిల్లలకు తల్లికి వందనం, సంక్షేమ పథకాలను అమలు చేయాలని, రేషన్ కార్డులు, వితంతు పెన్షన్లను పంపిణీ చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నెల్లూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయ ప్రదం చేయాలని మస్తానమ్మ పిలుపునిచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి మా రుబోయిన రాజా మాట్లాడుతూ రా ష్ట్రంలో అంగన్వాడీలందరూ పేద కుటుంబాలకు చెందిన వారని, పేద గర్భిణీ బాలింతలకు చిన్న పిల్లలకు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్లు మరియు మినీ వర్కర్లు అనేక సేవ లు అందిస్తున్నారని తెలిపారు. రుగుతున్న ధరలకు అను గుణంగా వేతనాలు పెరగలేదన్నారు. 12 వేల లోపు ఆదాయం ఉ న్న వారందరికీ సంక్షేమ పథకాలు మరియు తల్లికి వందనం అమలు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. అంగన్వాడి వర్కర్ కు రూ. 11,500 హెల్పర్లు, మినీ వర్క ర్ కు రూ. 7 వేలు రూపాయలు గౌ రవ వేతనం మాత్రమే ఇస్తున్నార న్నారు. అయితే అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా భావిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయక పోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.ఈ నేపథ్యంలో ని ఈ నెల 23న కలె క్టరేట్ వద్ద జరిగే ధర్నాను అంగన్వా డీ వర్కర్స్ అండ్ హెల్పర్స్, మండ లం లోని ప్రతి ఒక్క అంగన్వాడీ వ ర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. . పేడూరు సెక్టార్ అంగన్వా డి టీచర్స్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు

ఎస్ఎఫ్ఐ నిరసన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :విద్యను వ్యాపారం చేస్తున్న ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సం స్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను వేణు డిమాండ్ చేశారు. తోటపల్లి గూడూరు మండలం, నరుకూరులో ప్రయివేట్ పాఠశాల వద్ద ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురు వారం నిరసన చేపట్టింది. వేణు మాట్లా డుతూ విద్య ను వ్యాపా రం చెయ్యటం సరికాద న్నారు. ప్రభుత్వ నిబంధనలను బే ఖాతార్ చేస్తూ విరుద్ధంగా ప్రయివేటు పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల అమ్మకం చేస్తున్నా రని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధన లకు విరుద్ధంగా ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాల ల్లో పాఠ్యపుస్త కాలు అమ్మడం నేరమని వేణు అ న్నా రు. నరుకూరులో ఎయిమ్స్ హై స్కూల్ బాలాజీ స్కూల్,ు సింహపురి ఇంటర్నేషనల్ పేరుతో పాఠశాలల్లో అక్రమంగా పాఠ్యపుస్త కాలు అమ్మకాలు జరుపుతూ నిరు పేద తల్లిదండ్రులను దోపిడీ చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మాట్లాడు తూ ప్రభుత్వ నిబంధనల కు వ్యతి రేకంగా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశా లలో అధి కంగా ఫీజులు వసూలు చే స్తూ పేద విద్యార్థుల తల్లి దండ్రు లను దోచుకొం టున్నాయని ధ్వజమె త్తారు. ఎస్ఎఫ్ఐ జి ల్లా కమిటీ సభ్యులు దేవేంద్ర, ఎస్ ఎఫ్ఐ జిల్లా నాయకులు యగ్నేష్, దివేశ్, యశ్వంత్, బాబి, సుకుమా ర్, ఉన్నారు.

20 నుంచి ఎన్‌సిసి వార్షిక శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు

10 ఆంధ్ర నేవెల్ యూనిట్ ఎన్‌సిసి నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే ఆధ్వర్యంలో తొమ్మిదవ ఎన్ సి సి నేవల్ వార్షిక శిక్షణా శిబిరం కోట మండలం విద్యానగర్ లోని నేదురుమల్లి బాలకష్ణారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో 2025 జూన్ 20వ తేదీ నుంచి 29 జూన్ 2025 వరకు నిర్వహిస్తున్నట్లు ఎన్‌సిసి సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ శిబిరానికి క్యాంప్ కమాండెంట్ గా లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గొదంగవే వ్యవహరించనున్నారన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

1వలేటివారిపాలెం మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్ల సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు జివిబి కుమార్ పాల్గొని మాట్లాడారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఎన్ఆర్ఇజిఎస్ స్కీమ్ లో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ సమ్మెలో పాల్గొనాలని కుమార్ కోరారు. ఉపాధి హామీ పథకంలో హెచ్ఆర్ఏ పాలసీ అమలు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్ లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి -సైదాపురం : గుర్తు తెలియని ఓ వ్యక్తి మతదేహం లభ్యమైన సంఘటన సైదాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం చంగనపల్లి రోడ్డుఏగోకుల బందవనం రోడ్డు సమీపంలో గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మతదేహం స్థానికులకు కనిపించింది. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతుడికి సుమారు 40 ఏండ్ల వయస్సు ఉంటుందని, ఒంటిపై నలుపు రంగు షర్టు, బులుగు రంగు డ్రాయర్ ధరించి ఉన్నాడని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మెరుగైన విద్యుత్ సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు : విద్యుత్ శాఖ సూరింటెండింగ్ ఇంజినీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాలమేరకు వినియోగదారులకు మరింత మెరుగైన, సంతృప్తికరమైన సేవలందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మిభాయ్ అన్నారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ డైకస్ రోడ్డు సెక్షన్ పరిధిలోని అన్ని ట్రాన్స్‌ఫార్మర్లను మెయింటెనెన్స్ చేయడానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించామన్నారు.ఈ ప్రణాళిక ప్రకారం ట్రాన్స్‌ఫార్మర్లను సకాలంలో నిర్వహించడం ద్వారా ఎలాంటి అంతరాయాలు (పవర్‌ఇన్టరప్షన్స్) లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగించవచ్చని తెలిపారు లైన్ ఇన్స్పెక్టర్ సతీష్, లైన్ మెన్ రమేష్, సుధాకర్, యాసిర్, సర్దార్, సుబ్బారావు పాల్గొన్నారు

బిసిలకు మొండి చేయి..

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : రాష్ట్రంలో బిసిల ఓట్లతో అధికార పీఠాన్ని ఎక్కిన చంద్రబాబు నాయుడు బిసిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మళ్లీ నిర్మల విమర్శించారు. గురువారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిర్మల మాట్లాడారు. టిడిపికి చెందిన కొంతమంది బీసీ నాయకుల చేత బీసీలకు కూటమి ప్రభుత్వంలో స్వర్ణ యుగం వచ్చిందని ఊదర కొట్టించడం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పదేపదే ప్రశ్నిం చడంతో తప్పనిసరి పరిస్థితుల్లో తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల హామీలలో బీసీలకు ప్రకటించిన 50 ఏళ్ల వారికి పెన్షన్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, బీసీలకు ఇస్తా మన్న ఎలక్ట్రికల్ వాహనాలు, ఆడబిడ్డ నిధులు కద 18 వేల రూపాయలు, నేతన్న నేస్తం, బిసిలకు సబ్సిడీ రుణాలు, బిసి కార్పొరేషన్ భవన నిర్మాణం, బీసీల నిరుద్యో గులకు నిరుద్యోగ భతి లాంటి ఎన్నో హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు.

బోరుకు మరమ్మతులు చేయరూ..

ప్రజాశక్తి - సైదాపురం

మండల పరిధిలోని వేములచేడు ప్రాథమిక పాఠశాల, రామసాగరం, అంగన్‌వాడీ కేంద్రం వద్ద చేతిపంపు బోర్లు మరమ్మతులకు గురయ్యాయి. ఆ ప్రాంతవాసులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వాటికి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ : వ్యాపారాలకు సంబంధించి ట్రేడ్ లైసెన్సులు విధిగా తీసుకోవాలని నెల్లూరు నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య సూచించారు. సచివాలయాల పరిధిలో ఉన్న ట్రేడ్ లైసెన్స్ స్ట్రీట్ డేటాని తయారు చేయాల్సిందిగా సెక్రటరీలను ఆదేశించారు.పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా 18/2 సచివాలయం హరనాథపురం మస్టర్ కి వెళ్లి పారిశుద్ధ్య కార్మికుల హాజరు తీసు కున్నారు. అపార్ట్‌మెంట్‌ల వద్ద చెత్త సేకరణ సరిగ్గా జరగడంలేదని ఫిర్యాదు తమ దష్టికి వచ్చిందని డాక్టర్ చైతన్య తెలిపారు. హరనాథపురం లోని పలు అపార్ట్మెంట్ వద్దకు వెళ్లి సమస్యని అడిగి తెలుసుకున్నారు. ప్రతి అపార్ట్‌మెంట్‌లో ఒక లాగ్ బుక్ మెయింటైన్ చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.

ప్రకాశం రామయ్య ఇక లేరు..

హైదరాబాద్‌లో కన్నుమూత - పలువురు సంతాపం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అధినేత కంచర్ల రామయ్య(76) బుధవారం హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో కన్నుమూశారు. ఆరోగ్య సమస్యలు రావడంతో మే నెల 7న కందుకూరు నుంచి హైదరాబాదులో కిమ్స్ హాస్పిటల్‌కు కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. డాక్టర్లు వైద్య సేవలు అందిస్తూ ఉన్నారు. రామయ్య ఆరోగ్యం కుదుటపడి కందుకూరు తీసుకొస్తారని అందరూ భావిస్తున్న సమ యంలో రామయ్య శ్వాస విడిచారని తెలియడంతో ఇది నిజమా కాదా అని తెలుసుకోవడానికి ఆయన అభిమానులు ,కందుకూరు ప్రాంత ప్రజలు ప్రకాశం కాలేజీలో చదివి ఉన్నత స్థాయిలో ఉన్న వారు కుటుంబ సభ్యులకు ఫోన్లు చేయడం మొదలుపెట్టారు. రామయ్య చనిపోయాడని తెలియడంతో ఆయనతో సన్నిహిత సంబంధాలు ఉన్న స్నేహితులు, నిత్యం బాంధవ్యాలతో కొనసాగిన వారు దుఃఖసాగరంలో మునిగిపోయారు.

కంచర్ల రామయ్య (ఫైల్)

రామయ్య వలేటివారిపాలెం మండలం అత్తంటివారి పాలెం గ్రామ నివాసి. కందుకూరు టి ఆర్ ఆర్ కాలేజీలో డిగ్రీ చదివారు. కందుకూరులో కొన్ని వ్యాపారాలు కూడా సాగించారు. ఈనాడు జిల్లా విలేఖరిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేశారు. ఒంగోలు నుంచి హైదరాబాదు ఈనాడు విలేఖరిగా బదిలీపై రామయ్య వెళ్లారు. రామయ్య జర్నలిస్టుగా పనిచేస్తున్న సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తీవ్రంగా కషి చేశారు. విలేకరిగా పనిచేస్తున్న రామయ్య టిడిపి వీరాభిమాని. దగ్గుబాటి వెంకటేశ్వర రావు తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవారు. కందుకూరు నియోజకవర్గంలో పలు అభివద్ధి కార్యక్రమాలకు దగ్గుపాటి వెంకటేశ్వరరావు రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో నిధులను మంజూరు చేయించి పనులు చేయించారు. వెంకటేశ్వరరావు కేటాయించిన నిధులతో కందుకూరు పట్టణంలోని ఓ ప్రాంతానికి అభివద్ధి పనులు జరిగాయి. ఆ కతజ్ఞతతో రామయ్య ఆ ప్రాంతానికి దగ్గుపాటి వెంకటేశ్వరరావు నగర్ పేరు పెట్టించాడు. 1989- 94 మధ్య కందుకూరు ప్రాంతంలో టిడిపి కార్యక్రమాలు నిర్వహించడానికి ఎవరు సాహసించని సమయంలో కంచర్ల రామయ్య పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యకర్తలకు ఉత్సాహం నింపారు. ఆయన ప్రత్యక్షంగా ఆ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తర్వాత 1994 లో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చింది. రామయ్య కందుకూరు నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి పోటీ చేయాలని ప్రయత్నం చేశారు. ఆ సమయంలో రామయ్యకు అసెంబ్లీ టికెట్ రాలేదు. కందుకూరు మున్సిపల్ ఎన్నికలు జరిగేందుకు నిర్ణయించగా రామయ్యకు కందుకూరు మున్సిపల్ ఛైర్మన్‌గా పోటీ చేయడానికి అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు బి ఫామ్ అందజేశారు. కొన్ని కారణాలవల్ల రామయ్య ఎన్నికల్లో పోటీ చేయ లేకపోయారు. ఆ తర్వాత రామయ్య జర్నలిస్టుగా రాజీనామా చేసి కందుకూరు పట్టణంలో తన మిత్రులతో కలిసి ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీని ఏర్పాటు చేశారు. పోరాటయోధుడు ప్రకాశం పంతులు పేరుని ఆయన కాలేజీకి ప్రకాశం కాలేజీగా పెట్టుకున్నారు.

ఏప్రిల్ 1న జన్మదిన వేడుకల్లో మాట్లాడుతున్న కంచర్ల రామయ్య(ఫైల్)

తన రాజకీయ లక్ష్యం నెరవేరకపోవడంతో తన రెండోవ కుమారుడు కంచర్ల శ్రీకాంత్‌ను కందుకూరు జడ్పిటిసిగా అరంగేట్రం చేయించి ఎన్నికల్లో గెలిపించడంలో రామయ్య వ్యూహాలు ఫలించాయి. రామయ్య అడుగుజాడల్లో తన కుమారుడు ప్రస్తుతం ఎంఎల్‌సిగా ఉన్నారు. ఏడాది ఏప్రిల్ 1న రామయ్య జన్మదిన వేడుకలు ప్రకాశం కాలేజీలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఆ తర్వాత అనారోగ్య సమస్యలు రావడంతో మే 7వ తేదీన హైదరాబాద్ తీసుకువెళ్లారు. అక్కడ ఆపరేషన్లతో పాటు కొన్ని వైద్య సేవలు డాక్టర్లు అందిస్తూ ఉన్నారు. రామయ్య తిరిగి ఇంటికి వస్తాడని అందరూ భావిస్తున్న టైం లో ఈ వార్త బాధ కలిగించింది.

ప్రజాశక్తి అభిమాని రామయ్య

జర్నలిస్టుగా ఉన్న రామయ్య కందుకూరు పట్టణంలో ప్రకాశం కాలేజీ ఏర్పాటు చేసిన తర్వాత ప్రజాశక్తికి వీరాభిమానిగా ఉన్నారు. నిత్యం ప్రజాశక్తిలో వచ్చే వార్తలు చదువుతూ విలేకరులతో మాట్లాడటం సలహాలు సూచనలు ఇస్తూ వచ్చారు. ప్రజాశక్తి విలేకరులతో నిత్యం అనుబంధం కొనసాగించారు. రామయ్య లేని లోటు ప్రజాశక్తికి తీరనిది.

సిపిఎం సంతాపం

ప్రకాశం రామయ్య మరణం విద్యార్థి లోకానికి, ప్రజలకు, వారి కుటుంబానికి తీరని లోటని, సిపిఎం గుడ్లూరు మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సంతాపం ప్రకటిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎంతోమంది పేద విద్యార్థులకు, కాలేజీ ఫీజు, హాస్టల్ ఫీజు, లలో రాయితీలు కల్పించి, వాళ్ల ఉన్నత స్థితికి తోడ్పడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.

పొలంలో మఠం భూమి బోర్డు పెట్టిన మఠానికి సంబంధించిన స్వామి

వైసిపి నేత భారీ భూదందా..!

దేవుని భూమికి ఎసరు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాజీ ఎంపి, ప్రస్తుత నెల్లూరు రూరల్ వైసిపి నేత భారీ భూ దందా బయటకొచ్చింది. నగరంలోని జాతీయ రహదారి పక్కన సాక్షి కార్యాలయం వద్ద అహోబిళం మఠం భూమి రెండు ఎకరాలుంది. గతంలో ఈ భూములకు ఎలాంటి ప్రాధాన్యత లేకుండా పోయింది. ఇటీవల కాలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంది. ఎకరా కోట్లరూపాయలకు చేరుకుంది. ఈ క్రమంలో సర్వేనెంబర్ 295లో ఉన్న భూమి రికార్డులు మార్చినట్లు తెలుస్తోంది. అడంగళ్‌లో రెడ్డి అండ్ రెడ్డి పేరుతో ఉంది. పాత రికార్డులు అహోభిళం మఠంకు చెందిందిగా తెలుస్తోంది. ఈ వివాదంలో ఎప్పటి నుంచో కొనసాగుతోంది. పోలీసు స్టేషన్ కు వెళ్లినట్లు తెలిసింది. గతంలో వైసిపి అధికారంలో ఉండడంతో ఓ మాజీ ఎంపి వత్తిళ్లతో అధికారులు ఆ భూమి వైపునకు వెళ్లలేదు. దీనిని ఎంపినే ఆక్రమించారా ? ఆయన అనుచరులకు ఇచ్చారా ? తెలియడం లేదు. రెవెన్యూ రికార్డులో అనేక తికమకలున్నాయి. అడంగళ్‌ను మార్చి వేశారని తెలుస్తోంది. ప్రస్తుత రికార్డులు,పాత రికార్డులకు రెవెన్యూ అధికారులు పరిశీలిస్తున్నారు. ఇటీవల మఠంకు చెందిన స్వాములు ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని కలిసినట్లు తెలిసింది. దీంతో గురువారం మఠం పెద్దలు ఆ భూములు తమవేనంటూ బోర్డు పెట్టారు. ఈ కేసుకు సంబందించి నెల్లూరు రూరల్ తహశీల్దారును వివరణ కోరగా అడంగళ్‌లో రెడ్డి అండ్ రెడ్డి పేరుందని, కేసులునడుస్తున్నాయని, పరిశీలన చేయాల్సి ఉందని, తెలిపారు. దేవుని భూములను గత ప్రభుత్వంలోని పెద్దలు వదలలేని తెలుస్తోంది. వైసిపి నేతల భూ దందాతో దేవుని భూమికే బినామీ పేర్లుతో ఎసరు పెట్టారనే ఆరోపణలున్నాయి.

నిరసన తెలుపుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

డిపో ఎదుట ఎస్‌డబ్ల్యుఎఫ్ నిరసన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

10 గంటల పని విధానం, మహిళలకు రాత్రి షిఫ్ట్ డ్యూటీల నిర్ణయంపై ఆత్మకూరు ఆర్టీసీ డిపో ఎదుట గురువారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యూఎఫ్ గౌరవాధ్యక్షుడు షేక్ మొహమ్మదాలి, రీజినల్ వైస్ ప్రెసిడెంట్ యు నరసింహులు, కార్యదర్శి ఏ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి ఎం చెన్నయ్యలు మాట్లాడారు. కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసే నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనియన్లు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ఉద్యమిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఖాజా రహంతుల్లా, యు.పెంచలయ్య, ఎస్ శీనయ్య, ఎన్ పెంచలయ్య, నబిఖాన్, ఇస్మాయిల్, యూసుఫ్ అలీ అహమద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి అధికారులకు విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

: నెల్లూరు- ముంబాయి జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు, మరణాలు సంభవించకుండా అవసరమైన ప్రత్యేక చర్యలు జాతీయ రహదారి అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు భారత జాతీయ రహదారుల అధికార సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. నెల్లూరు- ముంబాయి జాతీయ రహదారి ఆత్మకూరు నియోజకవర్గంలో సంగం మండలం, జెండాదిబ్బ నుండి జిల్లా సరిహద్దు బాట వరకు విస్తరించి ఉందన్నారు. జాతీయ రహదారి నిర్వహణ చాలా నాసిరకంగా ఉందని, ముఖ్యంగా ప్రమాద హెచ్చరికలు లేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అంతేకాక సైన్ బోర్డులు, రోడ్డు మార్కింగ్, లైటింగ్, గుంతలు పూడ్చడం డ్రెయిన్లు, జంక్షన్ల అభివృద్ధి లేని కారణంగా ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. గతంలోనూ ఈ విషయమై లేఖ ద్వారా అధికారులకు సూచించినట్లు తెలిపారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రయాణాలు సాగించే వారికి రక్షణ లేకుండా పోయిందని, ముఖ్యంగా ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు ఈ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయమై మా దృష్టికి కూడా తీసుకొచ్చారని అన్నారు. వెంటనే అధికారులు ఆత్మకూరు నియోజకవర్గంలోని జాతీయ రహదారి అభివృద్ధి పనులు చేపట్టి అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు జాతీయ రహదారి ప్రమాణాలకు తగ్గట్లుగా రోడ్డు పనులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నామని అన్నారు.



మాట్లాడుతున్న తుమ్మల చంద్రారెడ్డి

బురదజల్లే కార్యక్రమాన్ని మానుకోండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

టిడిపిపై వైసిపి బురద జల్లే కార్యక్రమాన్ని మానుకోవాలని టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయినా సందర్భంగా తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. ఇవ్వని హామీలను కూడా ప్రజలకు చేస్తూ ప్రజా ఆమోదంతో కూటమినేతల సహకారంతో ప్రభుత్వాన్ని నిర్వహిస్తూ ఉంటే ఇది చూడలేని వైసిపి నేతలు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తూ తమ ప్రభుత్వంపై బురద జల్లి ప్రక్రియను మానుకోవాలని తెలిపారు.. ఐదేళ్లపాటు ప్రజలను మోసం చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఇష్టం వచ్చినంత దోచుకొని ప్రజల వ్యతిరేకతతో ఓడిపోయి ప్రతిపక్ష హోదా కూడా లేని ఆ పార్టీ నేతలు అనవసరపు నిందలు అర్థంపర్థం లేని మాటలు మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు.. మాపై బురద జల్లే ముందు మీకు అంటుకున్న బురదను తుడుచుకోవాలని సూచించారు.. మీరు మాపై నిందలు వేసే సమయంలో తిరిగి మా నుండి కూడా మీపై ఆరోపణల యుద్ధం కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, రూరల్ అధ్యక్షులు పెంచలచౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు పులిమి శైలజా రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ సర్దార్, తోడేటి వెంకటయ్య, సాగర్, సత్యం, మస్తాన్ నాయుడు, జయాకర్, వెంకట్ రెడ్డి తదితరులు హాజరయ్యారు..

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

వింజమూరు మండలం, నంది గుంట గ్రామ వాస్తవ్యులు హజరత్తయ్య అనే వ్యక్తి వివిధ పనుల నిమిత్తం పందిపాడులోని బంధువుల ఇంటి దగ్గర నుంచి అనుముసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని వినాయక సెంటర్ నుంచి స్వగ్రామానికి వెళుతుండగా అదుపుతప్పి స్కూటర్ ఆ ప్రాంతంలోని చర్చి గోడకు ఢీకొనడంతో గాయాలయ్యాయి. అనంతరం 108 లో ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి ఆ వ్యక్తిని తరలించారు.

కాంట్రాక్ట్ ముసుగులో మాకు అన్యాయం

లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆవేదన

నిరసన తెలుపుతున్న లారీ ఓనర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-కోవూరు

సివిల్ సప్లయ్ గోదాంలకు సరుకుల రవాణా వ్యవహారంలో తమకు అన్యాయం జరుగుతోందని లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సాలుచింతల సమీపంలోని గోదాంల సముదాయ ముందు వారు నిరసన వ్యక్తం చేశారు. .ఈ సందర్భంగా అసోసియేషన్ నేత కొండస్వామి నాయుడు, కదీర్ బాషా లు మాట్లాడుతూ, 1966 నుంచి ప్రభుత్వం వివిధ రకాల సరుకులను తమ లారీల ద్వారానే రవాణా చేస్తోందని తెలిపారు. అసోసియేషన్‌లో సుమారు రెండు వేల మంది లారీ యజమానులు సభ్యులుగా ఉన్నారని పేర్కొన్నారు. అయితే ఇటీవల కాలంలో కాంట్రాక్ట్ ముసుగులో తమను పక్కన పెట్టడం, తగిన సమాచారం లేకుండా ఇతరులను ప్రోత్సహించడం జరుగుతోందని ఆరోపించారు.గతంలో ఏర్పడిన ఒప్పందం ప్రకారం కాంట్రాక్ట్ ఉన్నవారికి 3, మాకు 7 నిష్పత్తిలో పనిని కేటాయించాలి. ప్రస్తుతం ఆ ఒప్పందాన్ని పట్టించుకోకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అధికారులు పిలిచినా కాంట్రాక్టర్ లు ముందుకు రాకపోయినప్పటికీ, మేమే ప్రజలకి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో తక్కువ బాడుగకే లారీలను తిప్పామని తెలిపారు."వెళ్లే సమయంలో తక్కువ బాడుగ ఉన్నా, తిరిగి వస్తూ ఏమన్నా లాభం వస్తుందని నమ్మి సేవ చేశాం. అయినా ఇప్పుడు మాపై వివక్ష కొనసాగుతోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు.నంద్యాలకు చెందిన ఓ కాంట్రాక్టర్ ముందుకు రాకపోయినా, అధికారులు అతనికే ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరమన్నారు. "ఇలా అయితే ఇక మేము సహించం. నిరసనలు తిప్పికొట్టలేము," అంటూ హెచ్చరించారు. అంతేగాక, గతంలో చేసిన రవాణా సేవలకు సంబంధించిన రూ.70,000 బకాయి ఇప్పటివరకు చెల్లించలేదని, దీనిపై కూడా అధికారులు స్పందించ కపోవడం ఆవేదన కలిగిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో , శ్రీనివాసులు రెడ్డి, షఫీ, వెంకటరమణయ్య, జయరామి రెడ్డి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విలీనంపై తల్లిదండ్రులు నిరసన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని భీమవరం పంచాయతీ వడ్డెపాలెంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను తరలించొద్దని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఎదుట గురువారం నిరసన వ్యక్తం చేశారు.కిలో మీటరు దూరంలో ఉన్న భీమవరం ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడాన్ని నిలుపుదల చేయాలని కోరారు.గ్రామంలో 30ఏళ్ల కిందట నిర్మించిన పాఠశాలలో ఎందరో విద్యార్థులు చదువుకొని ఉన్నతస్థాయికి వెళ్లారన్నారు. ప్రస్తుతం పాఠశాలలో 13మంది విద్యార్థులు ఉన్నారు.పాఠశాల యాజమాన్య కమిటీ ఆమోదం లేకుండా ఎలా పాఠశాలను తరలిస్తారని ప్రశ్నించారు. వ్యవసాయ కూలి పనులకు వెళ్లే తల్లి దండ్రులు ప్రతి రోజూ మాగ్రామం నుండి కిలోమీటరు వెళ్లి పిల్లలను పాఠశాలలో వదలి రావాలంటే ఇబ్బందులు పడుతామని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు వెళ్లాలంటే కిలోమీటరు దారిపోడవునా వంకలు, వాగులు, పంటపొలాలకు వెళ్లే కాలువలు నీటితో నిండి ఉండడంతో ఏ క్షణం ఏమి జరుగుతుందో భయపడాల్సి వస్తుందన్నారు. మాపిల్లలను మేము పంపము. చదువు లేకున్నా ఇంటి దగ్గర ఉంచుకుంటామన్నారు.పాఠశాలకు వెళ్లే క్రమంలో తమ పిల్లలకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు.మాబడిని మాగ్రామంలో ఉండేలా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాల ఎదుట నినాదాలు చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

విద్యార్థులకు బాక్స్‌లు అందజేత

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని" మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ" నిర్వహణలో ఉన్న బ్లెస్డ్ హోమ్ లోని పదవ తరగతి పాసైన విద్యార్థులను అభినందించడానికి విశ్రాంత అధ్యాపకులు ఎం.వి.ఎన్. ప్రసాద రావు ఫైలు, హాట్ బాక్స్ లను బహుమతిగా ఇచ్చి, వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా విద్యా దానం గొప్పదన్నారు. విద్యతోనే విలువలతో కూడిన జీవితాన్ని గడపగలరని, అదేవిధంగా ఆర్థికంగా ఎదగగలరని, ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని వారి జీవితాల్లో స్థిరపడి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సేవ చేయాలన్నారు. చదువు నేర్పిన గురువులను జ్ఞాపకం చేసుకోవాలని తెలిపారు.ప్రతి విద్యార్థి చదువు పట్ల శ్రద్ధ కలిగి అన్ని సబ్జెక్టులలో మంచి మార్కులు తెచ్చుకునేలా ప్రయత్నం చేయాలన్నారు. సామాజిక కార్యకర్త మాలకొండా రెడ్డి మాట్లాడుతూ పిల్లలు చక్కగా చదువుకొని,పదో తరగతి పాస్ అయినందుకు, వారికి అభినందనలు తెలిపారు. మరెన్నో ఉన్నత చదువులు చదువుకోవాలని అదేవిధంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. శుభ్రతను పాటిస్తూ క్రమశిక్షణతో మంచి నడవడికతో ఉండాలన్నారు. మీరు విద్యలో రాణించి,సమాజానికిఉపయోగపడే విధంగా తయారుకావాలన్నారు. ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడి సమాజానికి మేలు చేసేవారిగా ఉండాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు ఓ.చంద్రిక మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని, చదువుతోపాటు ఆటలు ఆడటం వల్ల మంచి ఉద్యోగాలలో స్థిరపడవచ్చు అన్నారు. అదేవిధంగా శారీరకంగా దఢంగా ఉండవచ్చని అన్నారు. దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడు తూ సంస్థను సందర్శించి విద్యార్థినులకు బహుమతులతో పాటు,చదువు పట్ల మంచి అవగాహన కలిగించిన ప్రసాద్ రావు కి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. గురువులు శేషగిరిరావుకు, లలితకు శాలువాలతో వారిని సన్మానించారు.

హాట్ బాక్స్‌లు అందజేస్తున్న దృశ్యం

జర్నలిస్టు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

ఆంధ్రప్రభ కావలి డివిజన్ ఇన్‌ఛార్జ్ బషీర్ కుటుంబం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం కావలి పట్టణం జనతాపేటలో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్యం కుదుటపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని కోరారు.ప్రమాద కారణాలను అడిగి తెలుసు కున్నారు. జాగ్రత్తలు పాటించి త్వరగా కోలుకోవాలని తెలిపారు ..జర్నలిస్ట్ బషీర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.



బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-వరికుంటపాడు

శ్రీ మానసా దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో వెలిసి ఉన్నటువంటి శ్రీ మానసా దేవి అమ్మవారి 11 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు చల్లా వంశస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభం కానున్నాయి. ఆలయాన్ని పలు రకాల విద్యుత్ దీపాలు పలు రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు.

తల్లికి వందనం అర్హులందరికీ వర్తింపజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు నగరం

తల్లికి వందనం పథకాన్ని అర్హులందరికీ వర్తింపజేయాలని, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ కోరారు. స్థానిక సంతపేట లోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒకటి తల్లికి వందనం పథకం అని గుర్తు చేశారు. చాలామంది విద్యార్థుల తల్లుల ఖాతాలో డబ్బులు జమ కాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మందికి కరెంట్ బిల్లు అధికంగా వచ్చిందని, అనేక కారణాలు చూపిస్తూ నగదు జమ చేయలేదని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాన్ని వర్తింపజేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలను వేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు షాన్‌వాజ్, అజీజ్ అహ్మద్, షాజహాన్, రామకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

సీనియారిటీతో బదిలీలు నిర్వహించాలి

ప్రజాశక్తి-నెల్లూరు నగరం

సచివాలయ ఉద్యోగులకు సీనియారిటీ ఆధారంగా బదిలీలు నిర్వహించాలని, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా అధికారులను కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్లో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ రాజకీయాలకు తావులేకుండా పారదర్శకంగా బదిలీ నిర్వహించాలని అన్నారు. ఉపాధ్యాయులకు నిర్వహించే బదిలీల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు నిర్వహించాలని కోరారు. బదిలీల కౌన్సెలింగ్ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. సీనియారిటీ ఆధారంగా కాకుండా, ఇతర పద్ధతుల్లో బదిలీలు నిర్వహిస్తే ఉద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గౌస్ బాషా, బాదుల్ల, వీమీర, ఖాజా పాల్గొన్నారు.

వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

యోగా దినోత్సవ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం

జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో జరుగుతున్న యోగా దినోత్సవ ఏర్పాట్లను ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయ తీలలో యోగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో 144 కేంద్రాలలో విద్యార్థులు, ప్రజలు కలిసి యోగా కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. యోగా కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అన్ని శాఖల ఉద్యోగులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబ డతాయన్నారు. 21వ తేదీ ఉదయం 6:30 గంటల నుండి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు ,ప్రజలు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. యోగా దినోత్సవ ఏర్పాట్లను ఎంఈఓ, కార్యాలయ ఏవో, ప్రధానోపాధ్యాయుని, ఉపాధ్యాయులు పరిశీలించారు.

గండికోటకు "జలచైతన్య" ప్రశంసా పత్రం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టడం, నీటి వనరుల పరిరక్షణ, నిర్వహణ, భూగర్భ జలమట్టం పెరుగుదల, ఇంకుడు గుంతల వలన కలిగే లాభాలపై సమాజాన్ని నిత్యం చైతన్యవంతం చేస్తున్న బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సామాజికవేత్త గండికోట సుధీర్ కుమార్ జలచైతన్యంపై ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. నీటి పొదుపు - భావితరాలకు మలుపు అనే అంశంపై నిర్వహించిన వెబినార్లో పాల్గొనడమే కాకుండా ప్రజలను, సమాజాన్ని చైతన్యవంతం చేస్తున్న గండికోటకు చత్తీస్గఢ్ రవిశంకర్ శుక్లా విశ్వవిద్యాలయం ఆన్లైన్ ద్వారా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆన్లైన్ ద్వారా అందజేసిన ప్రశంసాపత్రాన్ని తహశీల్దార్ ఏ. వెంకటేశ్వర్లు గురువారం గండికోటకు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గండికోట మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా భవిష్యత్ తరాలకు వారసత్వంగా అందివ్వాలని కోరారు. ప్రశంసా పత్రం అందుకున్న గండికోటను ఎంఇఒలు ఎం. దిలీప్ కుమార్, పాతపాటి వెంకటరత్నం, ఉపాధ్యాయులు,స్నేహితులు అభినం దించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి, కౌన్సిలర్ శ్రీదేవి పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాన్ని చూపుతున్న దృశ్యం

సమాధులను తొలగించిన వారిపై చర్యలు

ప్రజాశక్తి - ఉదయగిరి

పూర్వికుల జ్ఞాపకాలను కాపాడాలని వృద్ధుల ఆవేదనను ఆలకించి వెంటనే స్పందించిన శాసనసభ్యులు కాకర్ల సురేష్. గురువారం మండల పరిధిలోని వింజమూరు టిడిపి ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ను ఉదయగిరి మండలం, కోటాయిపల్లి గ్రామ భూ బాధితులు ఆయనను కలిసి 70 ఏళ్ల పూర్వీకుల జ్ఞాపకాలైన సమాధులను అన్యాయంగా తొలగించి ఆక్రమణకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజుల నుండి పత్రికలలో ఆ గ్రామం పై వస్తున్న కథనాలను చూసి బాధ్యతలు ఆవేదనను ఆలకించిన శాసనసభ్యులు కాకర్ల సురేష్ వెంటనే స్పందించి తహశీల్దార్ రామ్మోహన్ చరవాణి ద్వారా మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వెంటనే గ్రామంలో విచారణ చేపట్టి అక్రమంగా సమాధులను తొలగించిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఇలాంటి సమస్యలు గ్రామంలో తావివ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా గ్రామస్తులు మూడు తరాల అనుభవం ఉన్న వృద్ధులు ఎంఎల్ఎ కాకర్ల సురేష్ కు వినతిపత్రం అందజేశారు.

ఎంఎల్ఎకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

పరామర్శించేందుకు వెళుతున్న మాజీ ఎంఎల్ఎ

వైసిపి యాక్టివిస్ట్‌లకు పరామర్శ

ప్రజాశక్తి-కావలి

సోషల్ మీడియాలో ప్రభుత వైఫల్యాలను ఎత్తిచూపుతున్నారన్న కారణంతో వైసిపి దళిత నాయకుడు ఆత్మకూరి రాజేష్, దళిత జర్నలిస్ట్ దామెర్ల శ్రావణ్ కుమార్ లను అక్రమంగా అరెస్టు చేసిన విషయం విధితమే. కావలి సబ్ జైల్లో రిమాండ్ లో ఉన్న వారిని గురువారం కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు.అదే విధంగా బోగోలు మండలం కడనూతలకి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులను స్థలం విషయంలో టీడీపీనాయకులు మారణాయుధా లతో దాడిచేసి తిరిగి వైసిపినాయకులైన నాటకరాణి వెంకటరామయ్య, బాబు పై అక్రమ కేసు బనాయించి రిమాండ్ లో ఉన్న వారిని కూడా పరామర్శించారు.

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కావలి.

కావలి పట్టణం నివాసులు కానిస్టేబుల్ షేక్.బాబుల్ - రమీజ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా గురువారం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థద్వారాపేదలకు ఆకలి తీర్చిన దాతలుషేక్.బాబుల్ -రమీజ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.

ఓలేటి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో విలేకరిగా 40 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వార్తసీనియర్.జర్నలిస్ట్,ఆర్యవైశ్య నాయకులు ఓలేటి నాగేశ్వరరావు సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గురువారం నాగేశ్వరావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.నాగేశ్వరావు కుటుం బానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

ఉచితంగా రక్తపరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని అపోలో ల్యాబ్ క్లినిక్ నిర్వాహకులు సంధాని ఆధ్వర్యంలో గురువారం ఉచిత రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో ఉచితంగా బీపీ, షుగర్, థైరాయిడ్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఫలితాలను వారికి తెలియచేశారు. ఈ సందర్భంగా అపోలో క్లినిక్ నిర్వాహకులు సంధాని మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డుల పరిధిలోని కాలనీల్లోని పేదవారి కోసం ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసుల ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

: మండలంలోని వెన్నవాడ గ్రామంలో గురువారం ఓ గడ్డివామి దగ్ధమైంది. సచివాలయ సిబ్బంది తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పసుపులేటి చెంచయ్య అనే రైతుకు మూడు ఎకరాల గడ్డిని వామిగా వేసుకుని ఉన్నాడు. గడ్డివామి సమీపంలోని విద్యుత్ వైర్ల నుంచి షార్ట్ సర్క్యూట్ కారణంగా వామికి మంటలు అంటుకున్నాయి. సమాచారం అందుకున్న ఆత్మకూరు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. సుమారు రూ.30వేలు నష్టం వాటిలినట్లు రైతు చెంచయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

యోగాంధ్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కొడవలూరు

ఈనెల 21తేదీన జరుగుతున్న 11వ అంతర్జాతీయ యోగాంధ్రాను జయప్రదం చేయాలని ఎంపీడీఓ వెంకట సుబ్బారావు గురువారం కోరారు. ఈ యోగాంధ్ర దేకు ప్రతి ఒక్క సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు, మండల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

PUBLIC NOTICE UNDER SECTION 72 & 32 OF INDIAN PARTNER SHIP ACT. 1932 OF GIVEN BY MENTA VENKATA RAMAKRISHNA

1. This is hereby informed to the General Public and existing partner Makam Ramesh and myself ie., Menta Venkata Ramakrishna were acting as partners in the reg. firm namely Sri Murali Krishna Rice Mill, Vijayagopalapuram, SH.Pet, Nellore-2.

2. Whereas late Menta Rajeswari executed Reg. will deed bequeathing her share 70% in the firm namely Sri Murali Krishna Rice Mill to her peternal grand daughter Menta Aishwarya. That will deed came into force with effect from 10-03-2022. That in view of transmission of share in the firm to Menta Aishwarya, I Menta Venkata Ramakrishna retired both from the firm and partnership as Menta Aishwarya became major. Therefore, I have severed from the partnership and the firm and partnership is dissolved by operation of law. Hence I am giving this publice notice that Makam Ramesh is a single person can not run the firm or partnership without consent of Menta Aishwarya. That Makam Ramesh has no legal right or title in the partnership firm namely Sri Murali Krishna Rice Mill as if he is the sole properietor. Hence, public is hereby informed that I have retired from the firm bearing reg.no.38 of 2002 on the file of District Registrar of Firms by operation of law, That partnership is already dissolved and public is hereby cautioned not to deal with Makam Ramesh in respect of Rice Mill run by the firm.

Counter signed by
Menta Venkata Ramakrishna
Sri Murali Krishna Rice Mill, Nellore.